క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన



వేతనదారులతో మాట్లాడుతున్న శోభాదేవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఉపాధి పనుల్లో సాంకేతిక సిబ్బంది సూచనలను వేతనదారులు పాటించాలని ఏపీవో శోభాదేవి అన్నారు. సంతసీతారంపురం పంచాయతీ చినరావుపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గరిష్ట వేతనం వచ్చేలా పనులు చేయాలని, ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలు పనులు చేయటం ద్వారా మెరుగైన వేతనం గిట్టుబాటు అవుతోందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ రమణమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ కొత్త రమణ ఉన్నారు.

క్రీడాకారుడికి అభినందన



జయవర్ధనను అభినందిస్తున్న జగదీశ్వరరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 9, 10, 11 తేదీల్లో అంతర ట్రిపుల్ ఐటీ క్రీడా పోటీలు శ్రీకాకుళం క్యాంపస్‌లో జరిగాయి. క్రికెట్‌లో ఒంగోలు జట్టు రన్నర్‌గా నిలిచింది. ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్రీడాకారుడు జయవర్ధన జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించాడు. ఒక చేయికి వైకల్యం ఉన్నా, సక్రమంగా ఉన్న చేతితో బౌలింగ్ చేస్తూ రాణించాడు. జట్టులో కీలక బౌలర్‌గా రాణిస్తున్న ఈ విద్యార్థి పట్టుదల, పరిశ్రమను చూసి శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు అతన్ని సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ విద్యార్థి జాతీయ స్థాయిలో లక్నోలో జరిగిన డిజబుల్ టోర్నమెంట్‌లో 2022లో కూడా రాణించాడు. జయవర్ధన జీవితంలో ఉన్నస్థాయికి చేరాలని డైరెక్టర్, అధికారులు ఆకాంక్షించారు.

తక్షణ సాయం అందజేత



లక్ష్మికి సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండల కేంద్రానికి చెందిన గొర్లె అప్పలస్వామి సోమవారం మృతి చెందారు. ఈయన వైఎస్సార్ బీమా పాలసీదారుడు కావడంతో తక్షణ సాయంగా పది వేల రూపాయలు మంజూరైంది. ఈ మొత్తాన్ని అతని భార్య లక్ష్మికి మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కీర్తి తవుడమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాయన సింహాచలం, ముద్దాడ గౌరీ, మజ్జి రమణ, వల్లిరెడ్డి రమణ, మజ్జి బంగారు, అలపాన శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాహు, వెల్ఫేర్ అసిస్టెంట్ భవ్యశ్రీ, డిజిటల్ అసిస్టెంట్ పాగిరి రాము ఉన్నారు.

సిబ్బంది అంకితభావంతో పని చేయాలి

జి.సిగడాం: సచివాలయం, వివిధ శాఖలో పని చేస్తున్న అధికారులు సమర్థవంతంగా పని చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ నెల 21వ తేదీన గెద్దకంచరాం గ్రామంలో నిర్వహించనున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' ముగింపు కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, అన్ని సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు విధిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి ఉన్నారు.

మానసిక వికాసానికి అంగన్‌వాడీలు దోహదం

శ్రీకాకుళం అర్బన్: చిన్నారుల్లో మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు దోహదపడతాయని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ పరిధి దమ్మలవీధి సెక్టార్ పర్యవేక్షకురాలు పి.సీతామహాలక్ష్మి అన్నారు. ప్రపంచ బాలకార్మికుల నిర్మూలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని దమ్మలవీధి సెక్టార్‌లో జనభాగీదారి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారుల్లో ఆట, పాటలపై ఆసక్తి పెంపొందించి తద్వారా విద్యాభ్యాసం పొందేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. చదువుపై ఆసక్తి పెరిగితే బాలకార్మికులుగా ఎవరూ మారరన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు దమ్మలవీధి సెక్టారు పరిధిలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని కార్యకర్తలు బి.లక్ష్మి, శ్రీలక్ష్మి, ఎల్.జ్యోతి, ఎస్.జయ పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా

- విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్
- జేవీకే కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: జగనన్న విద్యా కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండల కేంద్రంలోని జె.ఆర్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో విడత జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వం పాఠశాలలను, విద్యార్థుల భవిష్యత్‌ను ప్రైవేటు యాజమాన్యాలకు తాకట్టుపెట్టిందని విమర్శించారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తన ప్రజా సంకల్పయాత్రలో ప్రభుత్వ పాఠశాలల దీనాస్థితి చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటి రూపురేఖలను మారుస్తామని హామీ ఇచ్చారన్నారు. మాట



శ్రీకాకుళం: జగనన్న ఆణిముత్యాలు రివార్డు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రకారం మనబడి నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మహర్దశ కల్పించారన్నారు. జగనన్న విద్యా కానుకలే కాకుండా అమ్మఒడి పథకం ద్వారా రూ. 15వేలు అందిస్తున్నారన్నారు. జగనన్న ఆణిముత్యాలు పంపిణీ కార్యక్రమంలో పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తన సొంత నగదును పారితోషకాలుగా అందజేశారు. మండలంలోని 8,539 మంది విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు, మూడు జతల యూనిఫాం



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో కానుక కిట్లు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి

, జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టులు, స్కూల్ బ్యాగ్, డిక్షనరీలను బడి తెరిచిన తొలిరోజే పంపిణీ చేసేలా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. ఎంఈవో ఎ.త్రినాథరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్ సీపీ మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, రాయపురెడ్డి భుజంగరావు, పి.సాయిరాం, ప్రధానోపాధ్యాయుడు బి.రమణయ్య ఉన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట జెడ్పీ పాఠశాలలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, బొంతలకోడూరులో సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ముద్దాడలో సర్పంచ్ ముద్దాడ శంకర్, కేశవరావుపేటలో సర్పంచ్ పైడి భాస్కరరావు కిట్లను పంపిణీ చేశారు.



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో కిట్లను అందిస్తున్న సర్పంచ్ శంకర్

జి.సిగడాం: మండలం పరిధిలో అన్ని ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు కానుక కిట్లను పంపిణీ చేశారు. ఆనందపురంలో వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, వైఎస్సార్‌సీపీ నాయకులు చిత్తిరి మోహన్ కిట్లను అందజేశారు.

శ్రీకాకుళం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండతోనే ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం పెరిగిందని వైఎస్సార్‌సీపీ నాయకుడు అందవరపు ప్రసాద్ అన్నారు. గుజరాతీపేటలోని అందవరపు వరహ నరసింహం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జేవీకే కిట్లు, జగనన్న ఆణిముత్యాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పి.ఇందిరామణి, కిల్లంశెట్టి అరుణకుమార్‌గుప్త పాల్గొన్నారు.

గార: ప్రభుత్వ విద్యకు సీఎం జగన్ ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ రఘురామ్ అన్నారు. శ్రీకూర్మం రెడ్‌క్రాస్ బాలికోన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 425 మంది విద్యార్థులకు కిట్లు అందజేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ అందవరపు బాలకృష్ణ పాల్గొన్నారు.

లావేరు: కిట్లను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు అన్నారు. బెజ్జిపురం హైస్కూల్ విద్యార్థులకు జేవీకే కిట్లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం రమణ, సీఆర్‌పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాంబాబు



ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేటలో కిట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్ భాస్కరరావు



గార: కానుక కిట్లన అందజేస్తున్న దృశ్యం



జి.సిగడాం: ఆనందపురంలో కిట్లను అందజేస్తున్న నాయకులు



లావేరు: బెజ్జిపురంలో కిట్లను అందజేస్తున్న నాయకులు

విద్య, వైద్యంలో సమూలమార్పులు

- పేదల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం
- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పేదోడికి కార్పొరేట్ విద్య, వైద్యం అందించి ధనవంతుడుతో సమానంగా జీవించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పేదల తలసరి ఆదాయం పెంచి సమాజంలో తారతమ్యాలు లేకుండా చేసేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. శ్రీకాకుళం నగరంలోని 22వ డివిజన్ ఇన్‌చార్జి టంకాల బాలకృష్ణ ఆధ్వర్యంలో శాంతినగర్, రిమ్స్ రోడ్ సచివాలయ పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. అనంతరం ధర్మాన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అందుకోవడం ప్రజల హక్కన్నారు. అయితే గత ప్రభుత్వం వాటిని ఓట్ల కోసం వాడుకున్నాయే తప్ప ప్రజలకు సంపూర్ణంగా సంక్షేమ ఫలాలు అందించలేదన్నారు. ఇవాళ వ్యవస్థల్లో అవినీతి అన్నది తుడుచి పెట్టుకు పోయిందన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు చెబితేనే పథకాలు అందేవని ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. పథకాలు అందుకునేందుకు మీలో ఎవ్వరూ లంచం ఇవ్వడం లేదు.. కోరకుండానే అన్నీ మీకు అందిస్తున్నాం.. ఇది కదా అసలైన మార్పు అంటే అని అన్నారు. ఈ మార్పును ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మేలు చేసే ప్రభుత్వానికి అండగానిలిచి మరోసారి వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలి కోరారు. విద్య, వైద్య రంగాల్లో గొప్ప మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో ఎవ్వరూ పట్టించుకోలేదు. కానీ ఈ రెండు రంగాలపై ప్రధానంగా దృష్టి సారించి సీఎం జగన్ పెద్ద ఎత్తున మార్పు తీసుకొచ్చారన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వాస్పత్రిని ఒకసారి చూస్తే తెలుస్తుంది. వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 900 పడకలు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెప్పారు. ప్రభుత్వాస్పత్రుల కంటే ప్రైవేట్ ఆస్పత్రులు గొప్పవి కాదని నిరూపించింది వైఎస్సా కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు ఏ రంగాన్ని అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. విభజిత ఆంధ్రాలో టీడీపీ సర్కార్ ఐదేళ్లలో 4,500 కిలో మీటర్ల రోడ్లు వేస్తే వైఎస్సార్‌సీపీ సర్కార్ నాలుగేళ్లలో ఆరువేల కిలోమీటర్ల అభివృద్ధి చేశామన్నారు. నాలుగు పోర్టులను నిర్మిస్తున్నామన్నారు. భవనాలు కడితేనే అభివృద్ధి కాదని.. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అసలైన అభివృద్ధి అని మంత్రి వివరించారు. వృద్ధాప్య పింఛన్లతో ఎంతోమంది ఆనందంగా ఉన్న విషయాన్ని తాను గడప గపపకూ వెళ్లినట్టు గుర్తించానన్నారు. పాఠశాలల పునః ప్రారంభమైన రోజునే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యా కానుకలను అందించామన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా మంచి ఆహారం అందిస్తున్నట్టు చెప్పారు. సమాజంలో గొప్ప మార్పులు తీసుకువచ్చేందుకు సీఎం జగన్ నడుం బిగించారన్నారు. ఎన్నుకున్న ప్రజల ప్రతినిధిగా జిల్లా ప్రజల ప్రయోజనాలే ముఖ్యమన్నారు. జిల్లా విభజనలో భాగంగా ఎచ్చెర్లను వేరే జిల్లాకు తరలిస్తామంటే సీఎం జగన్‌కు వద్దని చెప్పి ఒప్పించానన్నారు. ఈ విధంగా ఆ నియోజకవర్గాన్ని కూడా శ్రీకాకుళం జిల్లాలోనే కొనసాగే విధంగా చేయగలిగామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం దొరకాలనే ధ్యేయంతో సానుకూల విషయాలను దృష్టిలో ఉంచుకుని సీపీఎస్ రద్దు చేసి ఆ స్థానంలో జీపీఎస్‌ను తీసుకువచ్చామన్నారు. రిటైర్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కూడా నిలబెట్టే విధంగా జీపీఎస్‌ను రూపొందించినట్టు చెప్పారు. టంకాల బాలకృష్ణ కోరిన విధంగా హరిజన వీధిలో రహదారి, డ్రైనేజీ నిర్మాణం, రిజర్వు సైట్‌లో పార్కు నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని మంత్రి వెల్లడించారు. తొలుత బావాజీ మఠమ్ ప్రాంతంలో రూ.13.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, కాలువల నిర్మాణాలను మంత్రి ధర్మాన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చల్లా ఒబులేశు, యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, కార్పొరేషన్ చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరిబాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎం.వి.స్వరూప్, సాధు వైకుంఠరావు, పొన్నాడ రుషి, ఎం.ఎ.రఫీ, కోణార్క్ శ్రీనివాస్‌రావు, ఎన్ని ధనుంజయరావు, ఎండ రమేష్, బరాటం సంతోష్, తెలుగు రమేష్, వానపిల్లి రమేష్, తోట తారక్, తేజ, చల్లా అలివేలు మంగ, గుంట జ్యోతి, సుగుణా రెడ్డి, గాయత్రి పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ బ్రోచర్‌ను అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

యువతకు సివిల్స్ విజేత కల్యాణి ఆదర్శం

శ్రీకాకుళం న్యూకాలనీ: ఆలిండియా సివిల్స్‌లో విజేతగా నిలిచిన శ్రీకాకుళం రూరల్ మండలం వప్పంగి గ్రామానికి చెందిన చల్లా కల్యాణ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని శర్వాణి విద్యాసంస్థల అధినేత, రాష్ట్ర కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు అన్నారు. కల్యాణిని సోమవారం శర్వాణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో సత్కరించి అభినందించారు. యువతకు, విద్యార్థి లోకానికి రోల్‌మోడల్‌గా నిలిచిన కల్యాణి మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కల్యాణి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా సంకల్ప బలంతో పనిచేస్తే విజయం సాధించడం కష్టమేమీ కాదన్నారు. ప్లాన్, ప్రిపేర్, పెర్ఫార్మ్ (ట్రిపుల్ పీ) సూత్రాన్ని పాటించి భవిష్యత్తులో అత్యుత్తమ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తన విజయంలో తల్లిదండ్రులతోపాటు వప్పంగి గ్రామ ప్రజల ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. తన జీవిత లక్ష్యం నెరవేరినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, హెచ్‌ఎం డాక్టర్ కె.రేఖ, సత్యవాణి, హేమలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కల్యాణిని సత్కరించిన సూరిబాబు తదితరులు

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలి

- ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్‌జీవీ ప్రసాదరావు

శ్రీకాకుళం క్రైమ్: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరూ పోరాడాలని శ్రీకాకుళం ట్రాఫిక్ డీఎస్పీ సీహెచ్‌జీవీ ప్రసాదరావు అన్నారు.

యాంటీ డ్రగ్‌కై పోరాడి సంఘానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో ట్రాఫిక్ డీఎస్పీ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆటో యూనియన్ సంఘాల వారిచే సోమవారం మానవహారం, అక్కడి నుంచి సూర్యమహాల్ కూడలి వరకు అవగాహనా ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ జోలికి పోవొద్దు.. చెడుకు బానిస కావొద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, నల్లమందు, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి వారి బంగారు భవితను అంధకారంలోకి నెట్టుకోవద్దని, సంఘానికి కీడు చేయవద్దన్నారు. విద్యార్థులు, ట్రాఫిక్ ఎస్సైలు పి.వి.రమణ, కె.వెంకటేషు, రమేష్‌బాబు, రమణమూర్తి, రామారావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- చిలకపాలెంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన నడుస్తోందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే చూడాలని ప్రజలు నిర్ణయానికి వచ్చారన్నారు. చిలకపాలెం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిని వివరించారు. రేషన్ కార్డు వారీగా ప్రజలకు వర్తించిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 98 శాతం నెరవేర్చారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ నిర్ణయం సాహసంతో కూడుకున్నదన్నారు. పొత్తు లేకుండా ఎన్నికల్లో పోటీ చేసే ధైర్యం టీడీపీకి లేదన్నారు. సంక్షేమం విస్మరించి ప్రజాగ్రహానికి గురైన చంద్రబాబు ఇప్పుడు పేదలపై కపట ప్రేమ నటిస్తున్నారన్నారు. తప్పుడు మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, స్థానిక సర్పంచ్ డొంక ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు రోజారాణి, స్థానిక నాయకులు డొంక వెంకటరమణ, వెంకునాయుడు, బగ్గు రాజారావు, సీరపు శ్రీరాంమూర్తి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

హామీలన్నీ అమలు

ఎచ్చెర్ల క్యాంపస్: గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ దాదాపు అమలు చేశారని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. అజ్జరాం గ్రామంలో సోమవారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అజ్జరాం గ్రామంలో రూ. 3.31 కోట్లు స్వయం సహాయ సంఘాల మహిళలకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్ బాబా, ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు బోర సాయిరాం, సర్పంచ్ సగ్గు స్రవంతి, ఎంపీటీసీ సభ్యుడు బోర గోవిందరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

సంక్షిప్తంగా..

వైఎస్సార్‌సీపీ నాయకుల పరామర్శ

రణస్థలం: జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ ఇటీవల గాయపడ్డారు. విషయం తెలియడంతో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అతన్ని సోమవారం పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే జె.ఆర్.పురంలోని వెంకటేశ్వర కాలనీలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త దుప్పాడ సూరిబాబు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, టేకి బ్రహ్మజీ, గోవిందదాసు సాయి ఉన్నారు.

తాళ్లవలసలో వైద్య శిబిరం

లావేరు: ఫ్యామిలీ డాక్టరు విధానంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని లావేరు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టరు మణిభూషణ్ అన్నారు. తాళ్లవలస గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు ప్రక్రియలో భాగంగా సోమవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది శిబిరానికి వచ్చిన వారికి ఉచితంగా వైద్య తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.

దిశ యాప్‌పై అవగాహన

లావేరు: దిశ యాప్ ప్రతిఒక్కరి సెల్‌ఫోన్‌లో ఉండాలని సచివాలయాల ఎంఎస్‌కేలు, పోలీసులు సూచించారు. వెంకటాపురం, లావేరు గ్రామాల్లో సోమవారం దిశ యాప్‌పై ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. సెల్ ఫోన్లలో దిశ యాప్‌ను ఇన్‌స్టాల్ చేయించారు.

ముగిసిన సంగీత శిక్షణ శిబిరం

శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లి ఆదిత్యనగర్‌ని మనిపాత్రుని క్రియేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16వ తేదీన ప్రారంభించిన సంగీత వేసవి శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా అకాడమీ కోర్సు డైరెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కీబోర్డు, గిటార్, తబలా, డోలక్, ప్యాడ్స్, డ్రమ్స్‌లలో పిల్లలకు శిక్షణ ఇచ్చామన్నారు. పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దుమ్ము రామారావు, పల్లె తేజలక్ష్మి, డి.గోవిందరావు, పి.రామకృష్ణ పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన

జి.సిగడాం: జి.సిగడాం మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో కాలువ నిర్మాణ పనులకు సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు సహకరిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామన్నారు. దళితవీధిలో కాలువలు లేక వాడుక నీరు వెళ్లక ఇబ్బందులు పడుతున్నామని ఇటీవల నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ దృష్టికి స్థానికులు తీసుకొచ్చారు. తక్షణమే కాలువ పనుల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈఈ బగాది భాగ్యలక్ష్మికు సూచించారు. పనులు మంజూరు కావడంతో శంకుస్థాపన చేసినట్టు సర్పంచ్ పేర్కొన్నారు. నాయకులు ముద్దాడ గౌరీ, మజ్జి రమణ ఉన్నారు.